

దసరా నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ సీపీ ఆనంద్‌ను కలిసి ఆహ్వానపత్రం అందజేస్తున్న జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు కె.రాజేశ్వర్‌యాదవ్ - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

మన్సూరాబాద్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ శ్రీలక్ష్మీనరసింహకాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రూ. 12.20లక్షలతో చేపడుతున్న ఈ పనులను స్థానిక కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ ప్రారంభించారు. నాణ్యతాప్రమాణాలతో పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్‌యాదవ్, కాలనీసభ్యులు పాల్గొన్నారు.

లెప్రసీ బాధితులను స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ శిరిడీ సాయి భక్త సేవా ట్రస్ట్ చైర్మన్ సాముద్రికం నర్సింహారావు సహకారంతో స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు మరియాద రమేష్ ఆధ్వర్యంలో లెప్రసీ కాలనీల్లోని పిల్లలకు బుధవా రం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్, సంతోష్‌నగర్‌కాలనీ, చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్‌లోని విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈసందర్భంగా స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ పేదల పిల్లలను గుర్తించి ఉచితంగా బ్యాగులను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. లెప్రసీ బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. శిరిడీ సాయి భక్త సేవా ట్రస్ట్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మల్కన్న, పుల్లయ్య పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : జితేందర్

చంపాపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికి ఆరోగ్యవంతమైన యువకులు తమ రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని టీపీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో బుధవారం ఎస్ఎన్ కార్ డెకర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జితేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది కేవలం సేవ మాత్రమే కాదని, ప్రాణాలను కాపాడే మహత్తర యజ్ఞం అని అన్నారు. కార్యక్రమంలో నిర్వాకులు ఏమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ఎండీ వాజిద్, బండి సురేందర్ పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

సరూర్‌నగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ మునిసిపల్ కార్యాలయంలో బుధవారం సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ప్రత్యేకాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కమిషనర్ సరస్వతితో కలిసి బుధవారం నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ జాన్‌కృపాకర్, డీఈఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై యాదగిరి, టీపీవో కిరణ్ కుమార్, ఏఈ హరీశ్, జేఏవో అరుణ, మమత, అధికారులు పాల్గొన్నారు.

క్రీడాలో స్వచ్ఛతా హి సేవ

సంతోష్‌నగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సంతోష్‌నగర్‌లోని ఐసీఏఆర్-సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ క్రీడాలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని అమలు పరిచారు. ఈసందర్భంగా ఏఐసీఆర్‌పీఏఎం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కె బాలు సంస్థలోని 125మంది సభ్యులకు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేపించారు. ఉద్యోగులు, సిబ్బంది తమ దిన చర్యలో భాగంగా కార్యాలయాన్ని స్వచ్ఛతను స్వీకరించాలని, సంస్థ ప్రాంగణాన్ని ఏడాది పొడవునా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ నాగార్జునకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా వ్యవసాయ పరిశోధన, విద్యాశాఖ, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ప్రతి సంవత్సరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ పక్షం రోజుల్లో వ్యవసాయ సమాజంలో స్వచ్ఛత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ దత్తత తీసుకున్న గ్రామాల్లో అవగాహన కార్యక్రమం, పరిశుభ్రత క్విజ్‌పోటీ వంటి వివిధ కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు.

గోవు గరుక స్తంభం ప్రతిష్ఠ

కొత్తపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): కొత్తపేటలోని ప్రసన్న మహాకాళీ ఆలయంలో బుధవారం గోవు గరుక స్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. వాసవీ ఇంటర్నేషనల్ వనితాక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాసగుప్తా, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం కొత్తపేట అధ్యక్షుడు మాడూరి వాసుగుప్తా, వనితా క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి వేణమ్మ, సెక్రటరీ పొట్టి సుధీప్నా, వాసంతి, హరిప్రసాద్, గోపీకృష్ణ పాల్గొన్నారు.

స్వస్త్ వారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం స్వస్త్ వారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమా న్ని శాలివాహననగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి ప్రారంభించారు. బుధవారం నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ప్రతి రోజు నిపుణులైన వైద్యులతో ఆరోగ్య పరీక్షా శిబిరాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ తరుణ్ తెలిపారు. బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని కమల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ సునీత మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులతో పాటు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప, రేణుక, కళావతి, మానస, ఇందిర, రెబెకా, విజయ్‌కుమార్, మధు, నరేందర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత తెలుసుకోవాలి

కొత్తపేట : ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత తెలుసుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి సూచించారు. బుధవారం రాక్‌టౌన్ కాలనీలోని సువిద్య స్కూల్ నుండి 57 మంది విద్యార్థులు రాచకొండ చిల్డ్రన్స్ ట్రాఫిక్ ట్రెయినింగ్ పార్కును సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సిబ్బంది రమేష్ ట్రాఫిక్ రూల్స్ వీడియోలు, రైమ్స్ ప్రదర్శించారు. పార్కు గోడలపై రోడ్డు సైన్స్ చార్టును, సైన్‌బోర్డులపై ఉన్న బొమ్మలు చూపుతూ వాహనాలు నడిపే వేళ జాగ్రత్తలను ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ముగిసిన వేద ఘోష చతుర్వేద పారాయణం

మన్సూరాబాద్ : నాగోల్ డివిజన్ శివపురికాలనీలో గల శ్రీశైవ మహాపీఠంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వేద ఘోష చతుర్వేద పారాయణం బుధవారం భక్తిశ్రద్ధలతో ముగిసింది. మహాపీఠం పీఠాధిపతి డా.అత్తలూరి మృత్యుంజయశర్మ, ఉపపీఠాధిపతి ఎండీఎం ప్రసాద్‌ల ఆశీర్వచనం, ఆస్థాన పండితులు ముదిగొండ అమర్నాథ్‌శర్మ, శ్రీశైవ మహాపీఠం పాలక సమితి ప్రధాన కార్యదర్శి ముదిగొండ వీరభద్ర మల్లికార్జున రావుల ఆధ్వర్యంలో వేదోపాధ్యాయ కాశీపతి సోమయాజులు పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆదేశాలనుసారం 46మంది వేద పండితులు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాల్లోని 82పన్నాలను నిత్యం 5గంటల చొప్పున మూడు రోజుల పాటు పఠించారు. అనంతరం వేదోపాధ్యయ కాశీపతి సోమయాజులుతో పాటు 46మంది వేదపండితులను పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. నిర్మల గౌతమాశ్రమ వ్యవస్థాపకులు నిర్మల రాజవీరేశ్వరశర్మ, లలిత దంపతులు, శ్రీశైవ మహాపీఠం పాలక సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ చేయించి రూ.95,237 దోపిడీ

కొత్తపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో ఓ వ్యాపారితో సైబర్ నేరస్థులు ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ చేయించి రూ.95,237 దోచుకున్నారు. ఎస్‌హెచ్ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ శ్రీరాంనగర్‌లో ఉండే వ్యాపారి సంకలమద్ది శ్రీనివాస్‌రెడ్డి కొన్నాళ్లుగా వాటర్ బిల్ చెల్లించలేదు. ఆగస్టు 11న 6303323494 నెం. నుంచి వాటర్ బిల్ చెల్లించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ నుండి మెస్సేజీ వచ్చింది. అతడు వెంటనే మెస్సేజీ వచ్చిన నెం బర్‌లో సంప్రదించి, బిల్ చెల్లిస్తానని చెప్పాడు. సదరు మెస్సేజీ పంపిన సైబర్ నేరగాళ్లు అతడి నెంబర్‌కు వాట్సాప్‌లో ఏపీకే ఫైల్ పంపించారు. అతడితో సదరు ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేయించారు. అతడు ఫైల్ ఓపెన్ చేయగానే తనకు తెలియకుండానే ఫోన్‌లో ఉన్న విలువైన సమాచారమంతా తెలుసుకున్నారు. క్రెడిట్ కార్డు వివరాలు పంపాలని సూచన రావడంతో అన్నీ వివరాలు పంపించాడు. వెంటనే అతడికి తెలియకుండానే పలు విడుతల్లో అతడి క్రెడిట్ కార్డు నుండి రూ.95,237 సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి బదిలీ అయ్యాయి. బుధవారం బాధితుడి సైబర్ క్రైమ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బీఎన్‌రెడ్డినగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌నాథ్ తదితరులు



మాదన్నపేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్



సైదాబాద్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ సంగిరెడ్డి స్వర్ణలతారెడ్డి తదితరులు



మూసారాంబాగ్ బాలదానమ్మ బస్తీ కమ్యూనిటీహాల్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, సురేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్



బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాలు



నాటి పోరాట యోధుడు జానకిరామ్‌రెడ్డిని సన్మానిస్తున్న జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి



తుర్కయంజాల్ చౌరస్తాలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నర్సింహగౌడ్

జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి : తెలంగాణ విమోచన దినోత్సవాలను ఎల్బీనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మలక్‌పేట నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మన్సూరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, కార్యదర్శి నరేష్‌యాదవ్, కార్యాలయ కార్యదర్శి ఎడ్ల అమరేష్‌ముదిరాజ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి అమూల్యారెడ్డి, బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి పాల్గొన్నారు. నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, నల్లగొండ వాసి జానకిరామ్‌రెడ్డిని కొప్పుల నర్సింహారెడ్డి శాలువాతో సన్మానించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు విద్యాసాగర్, గంగదాసు కృష్ణారెడ్డి తదితరులు



హయత్‌నగర్ వార్డు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, బీజేపీ నాయకులు

ఉన్నారు. నాగోల్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంగ శ్రీకాంత్, సిద్దాల ఐలయ్య, సంజీవరెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు. హస్తినాపురం డివిజన్ జడ్పీరోడ్డులోని శ్రీరమణకాలనీ సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో, డీఆర్‌డీఎల్ చౌరస్తాలో బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు నరేష్‌యాదవ్, బీజేపీ, బీజేవైఎం సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కార్పొరేటర్ పవన్‌కుమార్ తన కార్యాలయంపైన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



కవాడిపల్లిలో జెండాను ఎగువేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ యశోదజంగమయ్యగౌడ్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్

డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్, జిల్లా కార్యదర్శి వగ్గుల సుందర్‌నారాయణ, కౌన్సిల్ సభ్యురాలు కాట విజయగౌడ్,



బాటసింగారంలో జెండాను ఆవిష్కరిస్తున్న గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, పాలకవర్గం

తోట మహేందర్‌యాదవ్, జంగారెడ్డి, కొత్త తిరుమల్, గట్టు మహేష్‌కుమార్ పాల్గొన్నారు. అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి



బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి



కొత్తపేటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

బోల్లం యశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మోహన్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో విమోచన దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతా



నాగోల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్



హస్తినాపురం డివిజన్ జడ్పీరోడ్డులో తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడుమల్లేష్‌గౌడ్

కాన్ని ఎగురవేశారు. ఉపాధ్యక్షులు భాస్కర్‌గౌడ్, యువమోర్చా అధ్యక్షులు కిరణ్‌కుమార్, కొర్లపల్లి స్వామి పాల్గొన్నారు.

భాగ్యనగర్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బంగారి బాబు

సరూర్‌నగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం(ఎఫ్ఎస్‌సీఎస్) పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమితులైన బంగారి బాబు బుధవారం సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు పీఐసీ చైర్మన్‌గా కొనసాగిన మర్రి నర్సింహారెడ్డి(బీఆర్ఎస్) స్థానంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వైస్ చైర్మన్ బాబును పీఐసీ చైర్మన్‌గా నియమించిన సంగతి విదితమే. ఈ క్రమంలో బుధవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరాంరెడ్డి, నాయకులు పుట్టగల్ల జగన్, యెలకొండ శ్రీధర్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, రాళ్లగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బంగారి అశోక్, కుమార్, విజయ్ కుమార్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వైస్ చైర్మన్‌గా ఉన్నప్పటి కన్నా ఎక్కువ బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. సంఘంలోని సభ్యులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు.



భాగ్యనగర్ సొసైటీ పీఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న బంగారి బాబు.. పాల్గొన్న మాజీ మేయర్ పారిజాతారెడ్డి తదితరులు

సొసైటీని లాభాల బాటలో నడిపించాలి: పారిజాతారెడ్డి

భాగ్యనగర్ రైతు సొసైటీని లాభాలబాటలో నడిపించడానికి నూతన పీఐసీ చైర్మన్ కృషిచేయాలని మాజీ మేయర్ పారిజాతానర్సింహారెడ్డి సూచించారు. రైతులకు పంట రుణాలు, సబ్సిడీ వ్యవసాయ పరికరాలు, ఎరువులు సకాలంలో అందజేసి సాగుకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆమె అన్నారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా రైతు సంఘాలు చర్యలు తీసుకుని ముందుకు పోవాలని సూచించారు.

‘సేవా పక్వాడా’ సక్సెస్సే మోదీకి నిజమైన జన్మదిన కానుక

● బీజేపీ మహేశ్వరం ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్

సరూర్‌నగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్న సేవా పక్వాడాను విజయవంతం చేయడమే ప్రధాని మోదీకి అందించే నిజమైన జన్మదిన కానుక అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ క్లస్టర్-1 అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, భిక్షపతిచారి, క్లస్టర్-2 అధ్యక్షులు వీరకర్ణారెడ్డి, ముఖేశ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సేవా పక్వాడాలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఎల్‌బీనగర్ : హుడా కాంప్లెక్స్‌లో చైతన్యభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేవైఎం నాయకులు రంజిత్‌కుమార్, భద్రి నాయకత్వంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బీజేపీ జాతీయ నాయకుడు శేఖర్జీ, నర్సింహారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందెల శ్రీరాములు, ధీరజ్‌రెడ్డి, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్‌కుమార్, రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడా కోకన్వీనర్ కరుణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురేష్, మాజీ కౌన్సిలర్ స్వరూప, బీజేపీ మాజీ అధ్యక్షుడు సిద్దు ముదిరాజ్, సాతెల్లి సాయినాథ్ పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : నాగోల్‌చౌరస్తా వద్ద నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్ మోదీ చిత్రపటం వద్ద కేక్‌ను కట్‌చేసి మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పార్టీ నేత అందెల శ్రీరాములుయాదవ్

అధ్యక్షుడు పంగ శ్రీకాంత్, నాయకులు సిద్దాల ఐలయ్య, మల్లేష్, సంజీవరెడ్డి, కేసీ పద్మారెడ్డి, నూకల పద్మారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్: కుంట్లూర్, పెద్దఅంబర్‌పేట్, పసుమాముల గ్రామాల్లో బీజేపీ నాయకులు కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పెద్దఅంబర్‌పేట్‌లోని ఇందిరా గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

హయత్‌నగర్: బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు బూర నరసయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు బోసుపల్లి ప్రతాప్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు రాంరెడ్డి, దయానంద్‌గౌడ్, రమేష్, నర్సింహగౌడ్, శ్రావణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సైదాబాద్: లయన్స్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ చెరువు కట్ట భవానీ శంకర ఆలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి, రమేష్‌గుప్తా పాల్గొన్నారు.

రాచకొండలో ప్రజాపాలన వేడుకలు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీపీ సుధీర్‌బాబు, ఇతర డీసీపీలు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేటలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రజాపాలన వేడుకలను పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలో విజయవంతమైన అనంతరం 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ నగరం భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తుచేశారు. అందుకే ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి, ఎల్బీనగర్ డీసీపీలు పద్మజా, ప్రవీణ్ కుమార్, డీసీపీ క్రైమ్స్ అరవింద్‌బాబు, డీసీపీ ఎస్ఓటీ రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్-1 మనోహర్, డీసీపీ ట్రాఫిక్- 2 శ్రీనివాసులు, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, డీసీపీ ఉమెన్‌సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

అన్మగల్ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

● తాత్కాలికంగా కూల్చివేతలు.. అంతలోనే మళ్లీ నిర్మాణాలు

హయత్‌నగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): అన్మగల్ హయత్‌నగర్‌లోని విలువైన ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 255లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను బుధవారం తహసీల్దార్ ఆదేశం మేరకు రెవెన్యూ సిబ్బంది తాత్కాలికంగా కూల్చివేతలు చేసి చేతులు దులుపుకున్నారు. కూల్చివేసిన కొద్ది సేపటికే మళ్లీ నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఇటీవల హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఓ అధికారి కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేటు సిబ్బందితో కలిసి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను పోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతుంటే తనకు ఎందుకు చెప్పలేదని తహసీల్దార్ జానకీ మంగళవారం జూనియర్ అసిస్టెంట్ ప్రణయ్‌ని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణం ఫొటోలు ఆర్ఐకి ఇవ్వడం జరిగిందని జూనియర్ అసిస్టెంట్ తహసీల్దార్‌కు తెలిపారు. తనకు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించినా జూనియర్ అసిస్టెంట్ పట్టించుకోలేదు. బుధవారం కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆర్ఐ స్వాతి అక్రమ నిర్మాణాలను తాత్కాలికంగా కూల్చివేసింది. కూల్చివేసిన కొద్ది సేపటికే మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టడం విశేషం.

నిందితులను అదుపులోకి తీసుకుని విచారించాలి

కొత్తపేట : కృతిక ఇన్‌ఫ్రా డెవలపర్స్ వందలాది మందికి ప్లాట్లు, ఫ్లాట్లు ఇప్పిస్తామంటూ కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితులు వా పోతున్నారు. ఈనెల 12న సదరు డెవలపర్స్ ఎండీ దుమావత్ శ్రీకాంత్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన సంగతి తెలిసిందే. నిందితుల్లో ఒక నిందితుడినే అరెస్టు చేశారని, మిగతా ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించాలని తమకు న్యాయం చేయాలని బాధితులు మరోమారు ఎల్బీనగర్ పోలీసులను బుధవారం ఆశ్రయించారు. ఎస్ఐ నర్సయ్యకు తమ సమస్యను విన్నవించారు. విచారణ కొనసాగుతోందని ఆయన బాధితులకు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ సదరు డెవలపర్స్ వారు కోట్ల రూపాయలు తీసుకుని సుమారు 200 మందిని మోసం చేశారన్నారు. సైదాబాద్‌లో సీఎస్‌కే డెవలపర్స్ వెంచర్‌ను, తట్టిఅన్నారంలో మరో వెంచర్‌ను ప్రీలాంచ్ పేరుతో దుమావత్ శ్రీకాంత్ బృందం చూపించారని డబ్బులు వసూలు చేశారని, పొజిషన్ ఇవ్వకుండా తీసుకున్న డబ్బు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

ఎల్‌బీనగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రవీంద్రాచారి, సత్యంచారి, జగ్జీవన్‌చారి, సల్వాచారి, శ్రీనివాసచారి, కృష్ణమాచారి, యజ్ఞకమిటీ అధ్యక్షుడు నారోజు కొండలాచారి, కార్యదర్శి చెన్నోజు వెంకటాచారి, కోశాధికారి బాణాల లింగాచారి పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరాచారి హాజరై విశ్వకర్మ భగవాన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మధుసూదనాచారి, రా



విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, లచ్చిరెడ్డి తదితరులు

జమౌళిచారి, చంద్రయ్యచారి, ఆనందాచారి, పద్మాచారి, రాజేంద్రాచారి, సత్యనారాయణచారి, మధనాచారి, కృష్ణాచారి, రామాచారి పాల్గొన్నారు.

బాటసింగారంలో..

మండల పరిధిలోని బాటసింగారంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ జెండా ఆవిష్కరణ చేశారు. బాలకృష్ణచారి, ఉమాకాంత్‌చారి, రమేష్‌చారి, శ్రీనివాస్ చారి, వేణుప్రకాష్‌చారి, రవిచారి పాల్గొన్నారు.

నాగోల్ డివిజన్ అయ్యప్పకాలనీలో..

మన్సూరాబాద్ : విశ్వకర్మ భగవానుడు చూపిన భక్తిమార్గం యావత్ హిందూ ప్రజలకు ఆచరణీయమని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ అయ్యప్పకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్‌లో బుధవారం విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్పకాలనీ శ్రీమద్విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి, సతీష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ : హయత్‌నగర్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో హయత్‌నగర్ వినాయకనగర్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి పుష్పాలంకరణ, అష్టోత్తర శతనామావళి, యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాగఫణి సతీష్‌చారి, కందుకూరు ఉదయ్‌చారి, కొండోజు ప్రవీణ్‌చారి, సంతోష్‌చారి, చేపూరి యాదగిరిచారి, కొల్లోజి బ్రహ్మచారి, గుడికందుల బ్రహ్మచారి, కొండోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వనస్థలిపురం: విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చాదర్‌ఘాట్ : విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం దిల్‌సుఖ్‌నగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం కమిటీ అధ్యక్షుడు వి.వేణుగోపాల్ చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ భగయాత్ చైర్మన్ లాల్‌కోట వెంకటాచారి పాల్గొన్నారు.